నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 5 | సంచిక: 48 | శుక్రవారం, 17 జూలై 2026 | పేజీలు - | వెల : 3/-









## • మేడారం పెండింగ్..

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### అధికారులకు మంత్రి సీతక్క ఆదేశం

**ఉమ్మడి వరంగల్, వాస్తవ తెలంగాణ** మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయ

సహదేవరావుతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనులు, మౌలిక సదుపాయాలు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు. మేడారం

సీఎం స్వయంగా అభివృద్ధి పనులను పరిశీలించడమే కాకుండా, రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని కూడా మేడారంలో నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. మిగిలిన పనులను ఆలస్యం చేయకుండా పూర్తి


మీనా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు

# చిన్నస్థాయి రైస్ మిల్లర్లకు అండగా ఉంటాం : కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ** :రాష్ట్రంలోని చిన్న స్థాయి రైస్ మిల్లర్లకు తాము అండగా ఉంటామని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత భరోసానిచ్చారు. బుధవారం హైదరాబాద్ లోని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆమె రైస్ మిల్లర్లతో సమావేశమయ్యారు. అనంత రం ఒక ప్రకటన విడుదల చేశా రు. ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొన కుండా, 8 నుంచి 10 కిలోలు తరుగు పేరుతో దాదాపు రూ.2 వేల కోట్ల రూపా యలను ఇందులో స్కామ్ చేసిందని ఆరోపించారు. పెద్ద రైస్ మిల్లర్లతో కుమ్మ క్కై చిన్న రైస్ మిల్లర్లను వేధిస్తున్నారని విమర్శించారు. రూ. 4 వేల కోట్లు ప్రభుత్వానికి బకాయిపడ్డ వారిని వదిలేసి, రూ.10 లక్షల నుంచి కోటి రూపాయల బకాయిలు ఉన్న చిన్న రైస్ మిల్లర్లను దొంగలుగా చూస్తున్నారని తప్పు పట్టారు. కరీంనగర్ లో ఒక మహిళ చనిపోయినా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. (మిగతా 2లో..)

# ఎనర్జీ స్టోరేజ్ హబ్‌గా.. తెలంగాణ

- అమరరాజా రాకతో మా కృషికి ఫలితం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**వాస్తవ తెలంగాణ** తెలంగాణను దేశంలోనే ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే. తారక రామారావు (కేటీఆర్) పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ గిగా కారిడార్‌లో అమరరాజా సంస్థ కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ (సీక్యూఫీ) ప్రారంభించడం సంతోషకర పరిణామమని ఆయన తెలిపారు. రూ.9,500 కోట్ల పెట్టుబడితో అమరరాజా చేపడుతున్న ప్రాజెక్టులో ఇది కీలక మైలురాయని పేర్కొన్నారు. తాము సాధించిన అతిపెద్ద ఎనర్జీ స్టోరేజ్ పెట్టుబడుల్లో అమరరాజా ఒకటని కేటీఆర్ అన్నారు. వచ్చే ఏడాది గిగాఫ్యాక్టరీలో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభానికి ముందు ఉత్పత్తి, ప్రక్రియల అర్హత నిర్ధారణకు ఈ ప్లాంట్ కీలకంగా ఉపయోగపడుతుందని వివరించారు. బ్యాటరీ పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ) నుంచి వాణిజ్య ఉత్పత్తి వరకు వారధిగా ఈ కేంద్రం పనిచేస్తుందని, అధునాతన ఎనర్జీ స్టోరేజ్ తయారీ కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆషాఢ బోనాల సంబురాలు.. శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని వేలాది ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర కోలాహలంగా ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు హైదరాబాద్‌లో ఈ వేడుకలు ఘనంగా అంకురార్పణ చేసుకున్నాయి. బోనాల పండుగ సామాజిక ఐక్యతకు నిదర్శనమని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లను కేటాయించిందని ఆయన వెల్లడించారు. ఆలయ ప్రాంగణాల్లో పారిశుధ్యం, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సేవలతో పాటు పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు.

# సదాశివపేటప్రభుత్వ ఉన్నత పాఠశాలప్రకృతి ఆరోగ్యంవిద్యపై అవగాహన కార్యక్రమం5 కంప్యూటర్ల బహూకరణ హరితహారం కార్యక్రమం









**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రకృతి, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి శంకర్ సార్ ఆదేశాల మేరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగానిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రకృతివనం ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి అద్భుతమైన ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రకృతి ఆహారం, ఆరోగ్యకరమైన జీవన విధానం, పర్యావరణ పరిరక్షణ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం గురించి వివరించారు. విద్యార్థులు ప్రకృతికి దగ్గరగా ఉంటే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

అనంతరం బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు 5 కంప్యూటర్లను హరితహారం డ్రైవ్ ను నిర్వహించారుఈకంప్యూటర్లు విద్యార్థుల డిజిటల్ విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఉదయం పూట సంగారెడ్డి లో గల సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియం కూడా సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి లింబాజీ, మండల విద్యాధికారి యం ఇ ఓ శంకర్, జిల్లా సైన్స్ అధికారి డి ఎస్ ఓ పి .సిద్ధారెడ్డి, యన్ జి సి జిల్లా సమన్వయకర్త మాధవ రెడ్డి, ప్రకృతివనం డైరెక్టర్ లవకుశ, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, ప్రకృతి ప్రేమికుడు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయ బృందాన్ని అతిథులు అభినందించారు.

## బాపూజీ నగర్‌లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గారి చేతుల మీదుగా పవర్ బోర్‌వెల్ ప్రారంభం



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్** /.కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక శాసనసభ్యులు శ్రీ గణేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరైన నిధులతో బోయిన్‌పల్లిలోని ,వార్డ్ 1, బాపూజీ నగర్ లో ఏర్పాటు చేస్తున్న పవర్ బోర్‌వెల్ ఏర్పాటును ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.“శుద్ధమైన నీరు ఆరోగ్యకరమైన జీవనం” అనే నినాదంతో కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ఈ ప్రాంత ప్రజల నీటి కష్టాలను తీర్చడానికి ఈ బోర్‌వెల్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాపూజీ నగర్ మరియు పరిసర ప్రాంతాల కాలనీ వాసులు పాలుపంచుకున్నారు.

## చిన్నస్థాయి రైస్ మిల్లర్లకు అండగా ఉంటాం : కల్వకుంట్ల కవిత

గత ప్రభుత్వం అధికారం కోల్పోయేనాటికి లక్షా 40 వేల టన్నుల దొడ్డు బియ్యం ఉన్నాయనీ, నాడు కిలోకు రూ. 48 చొప్పున అమ్మితే, ప్రస్తుత ప్రభుత్వం రూ.24 కిలో కు అని టెండర్ పెట్టి,కొన్ని రోజులకే మళ్లీ రూ. 21.70 కే దాన్ని అమ్మే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ బియ్యానికి సంబంధించి కోర్టులో కేసు పెండింగ్ లో ఉన్నప్పటికీ 10 వేల టన్నులు ధాన్యాన్ని లిఫ్ట్ చేశారని ఆరోపించారు. పెద్ద మిల్లర్లకు ఇచ్చిన ఆ బియ్యం టెండర్ ను చిన్న రైస్ మిల్లర్లకు అదే రూ. 21.70 లకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి వన్ టైమ్ సెటిల్ మెంట్ ఇవ్వాలని కోరారు. పెద్ద రైస్ మిల్లర్ల మిల్లులో నాలుగు సీజన్ల కు సరిపడా ధాన్యం ఉండాలనీ, దాదాపు 15 లక్షల టన్నులకు బదులుగా 5 లక్షల టన్నులు మాత్రమే ఉందని ఆమె విమర్శించారు.

**23 అసెంబ్లీ స్థానాలకు ఇంచార్జిలు**

టీఆర్ఎస్ రాష్ట్రంలోని 23 అసెంబ్లీ స్థానాలకు ఇంచార్జీలను నియమించింది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ కవిత ఒక ప్రకటన విడుదల చేశారు. 23 మందికి గానూ 12 మంది బీసీలు, ఆరుగురు ఎస్సీలు, ఐదు మంది ఓసీలు, ఒకరు ఎస్టీ నేత ఉన్నారు. మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాలకు త్వరలోనే ఇంచార్జిలను ప్రకటించనున్నట్టు చెప్పారు. కొత్త ఇంచార్జిలు పార్టీ పాంచజన్య సిద్ధాంతాన్ని ప్రతి గడపకు చేరవేసి తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

?సింగరేణి మెడికల్ బోర్డుపై ప్రకటన చేయకుంటే ఈ నెల 20 నుంచి నిరవధిక దీక్ష చేస్తానని ప్రభుత్వానికి తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అల్టిమేటం ఇచ్చారు. రిటైర్మెంట్ కు దగ్గరలో ఉన్న కార్మికులు ఆందోళన చెందవద్దనీ, డిపెండెంట్ ఉద్యోగాల కోసం పెట్టుకున్న డేట్ నే ప్రామాణికంగా తీసుకునేలా పోరాటం చేస్తానని ఆమె భరోసానిచ్చారు. గెలిచిన సంఘాలు డిపెండెంట్ ఉద్యోగాలను గంగలో కలుపుతున్న అడగటం లేదని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలన్నీ క్లియర్ అయ్యే వరకు నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## తారా ప్రభుత్వ కళాశాలలో స్వయంప్రతిపత్తి





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డిలో జిల్లాలోబాలికల ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఋతుక్రమ నిర్వహణ మినిస్టర్స్ హెల్త్ ఎగినర్ పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ విభాగం మరియు భాగ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బాలా ఫౌండేషన్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినులకు ఉచితంగా బయో డీగ్రేడబుల్ మరియు తిరిగి వాడగలిగే 1275 శానిటరీ కిట్లను పంపిణీ చేసింది.

ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం ఋతుక్రమ నిర్వహణపై ఉన్న అపోహాలను తొలగించడం మరియు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గైనకాలజిస్ట్ డా. లలిత, డాలలిత ఫెర్టిలిటీ లాపరోస్కోపిక్ సెంటర్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు ఋతుక్రమ సమయంలో పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహారంఆరోగ్య జాగ్రత్తలు, మానసిక ఆరోగ్యంశుభ్రమైన జీవన విధానంపై సమగ్ర అవగాహన కల్పించారు ఋతుక్రమం మహిళ జీవితంలో సహజమైన ప్రక్రియ అని, దీనిపై ఎలాంటి అపోహలు భయాలు లేదా సంకోచాలు అవసరం లేదని పేర్కొన్నారు నాణ్యమైన శానిటరీ ప్యాడ్లను ఉపయోగించడం వాటిని నిర్ణీత సమయ వ్యవధిలో మార్చుకోవడంపరిశుభ్రత పాటించడం సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు.

అలాగే బాలికల్లో రక్తహీనత నివారణకు ఐరన్, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ ఎం ప్రవీణ మాట్లాడుతూ విద్యార్థినుల ఆరోగ్యం విద్యాభ్యాసంతో సమానంగా ముఖ్యమైనదని మహిళా ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికిదోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం కోసం ఆరోగ్యం, పరిశుభ్రత,

మహిళా సాధికారతకు సంబంధించిన మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ విభాగాధిపతి డా.కొల్లి సరోజినీ చక్రవర్తి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల అధ్యాపకులు డా. జ్యోత్స్న, శ్రీమతి జ్యోతి డా వల్లి సౌభాగ్యండా అనిత, డా.సుమతి డా అశ్విని తదితర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం విద్యార్థినులకు శానిటరీ కిట్లను పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి, ఆరోగ్యానికి సంబంధించిన పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## విద్య, సంక్షేమం, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు









**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :-** మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు నిరంతరాయంగా కొనసాగు తున్నాయని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి. రోహిత్ రావు అన్నారు. గురువారం ఆయన మెదక్ పట్టణం, పాపన్నపేట మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా మెదక్ పట్టణంలోని 12వ వార్డులో ఉన్న టీజీటిడబ్ల్యూ యూఆర్జేసీ (బాలికల) కళాశాలలో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. విద్యార్థినుల కోసం నిర్మించనున్న హాస్టల్ భవనం, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, సీసీ రోడ్లు,యార్డ్ లైటింగ్ తదితర మౌలిక వసతుల పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేట్ స్థాయికి తీసుకెళ్లేలా సీఎం నాయకత్వంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. బాలికలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసం కొనసాగించేలా అన్ని సౌకర్యాలను దశలవారీగా కల్పిస్తామని తెలిపారు.మెదక్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి కోట్లాది రూపాయలతో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే వినియోగిస్తానని, కళాశాలకు భవిష్యత్తులో అవసరమైన అదనపు సౌకర్యాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి గ్రామంలో మత్స్యకార సంఘం సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను ప్రారంభించి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తర్వాత పాపన్నపేట ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్,వైస్ చైర్పర్సన్ దొంతి. నరేష్ గౌడ్, కౌన్సిలర్లు అనీస్ ఫాతిమా, హరిత, గంట సంపత్, రామకృష్ణ, గౌస్, నర్సింలు, కో-ఆప్షన్ సభ్యుడు తాహెర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, నాయకులు రాగి అశోక్, భూపతి రాజు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్టు 3 వరకు 'సర్' గడువు పొడిగింపు

## ఇంటింటి సర్వే, ఫీల్డ్ వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం షెడ్యూల్ను భారత ఎన్నికల సంఘం సవరించిన నేపథ్యంలో, కొత్త షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఆగస్టు 3వ తేదీ వరకు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను సేకరిస్తారని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే, ఫీల్డ్ వెరిఫికేషన్, దరఖాస్తుల పరిశీలన వంటి ప్రతి దశను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రజల నుంచి అందిన ఎన్యూమరేషన్ ఫారాలు, దరఖాస్తులను ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని పేర్కొన్నారు.

# నూతన బాధ్యతలు తీసుకున్న సౌమ్య రంజన్ దాస్ సేఫ్లై లాజిస్టిక్ మేనేజర్






**వాస్తవ తెలంగాణ మేడ్చల్ న్యూస్** గత ఐదు సంవత్సరాలుగా తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, మేడ్చల్ వాసులకు స్నేహ సంబంధాలతో ఎల్లప్పుడూ కష్ట సుఖాలను తెలుసుకుంటూ అనుభవాలను పంచుకుంటూ ఇటీవల ప్రమోషన్ తో బదిలీ అవుతున్న సందర్భంగా తమ స్నేహితులతో సరదాగా మాట్లాడుతూ తన అనుభవాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేడ్చల్ వాసులతో గడిపిన క్షణాలు మొదల మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పవన్, నవీన్, వినయ్ కుమార్, అరుణ, అనూష, హారిక, చంద్రశేఖర్ అభినందన్,శివ కుమార్, కృష్ణారెడ్డి, మైపాల్, సౌమ్య రంజన్ దాస్, అక్షయ్, విశ్వజిత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతుడు నరేష్ కుటుంబానికి పరామర్శ

## దశదినకర్మలో పాల్గొన్న కంఠారెడ్డి తిరుపతి రెడ్డి.. ఆర్థిక సాయం అందజేత








**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :–** హవేలీ ఘన్‌పూర్ మండలం నాగపురం గ్రామానికి చెందిన శాతం. నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, గురువారం నిర్వహించిన ఆయన దశదిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి. తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. నరేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. నరేష్ పిల్లల చదువులకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కుటుంబం ధైర్యంగా ఉండాలని, అవసరమైన ప్రతి విషయంలో తన సహకారం కొనసాగుతుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్యవ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మన్నె రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ పురం శంకర్, వార్డు సభ్యులు గుట్టమీది రమేష్, చాకలి మల్లేశం, గ్రామ పార్టీ అధ్యక్షుడు పురం రాములు,బూరుగుపల్లి మాజీ సర్పంచ్ చిన్న గౌడ్,నాయకులు కిరణ్ గౌడ్, హరి పంతులు, పలుగుమీది.సాయిలు,ఆనంద్, మంగలి.పోచయ్య, చంద్రమోహన్ గౌడ్, ఇస్మాయిల్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లూరి. శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి శ్రీనివాస్ దశదినకర్మలో పాల్గొని నివాళి



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :–** మెదక్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మల్లూరి. జగదీష్ తండ్రి మల్లూరి. శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన దశదినకర్మ కార్యక్రమం గురువారం పట్టణంలోని జీకేఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి హాజరై శ్రీనివాస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జగదీష్, ఆయన సోదరుడు నగేష్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఈ విషాదం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్యరెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాలగౌడ్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సోములు, చంద్రమోహన్ గౌడ్, ఇస్మాయిల్, కిరణ్ గౌడ్, గంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లి లో జగన్నాథ రథ యాత్ర లో కౌకుట్ల జీవన్ రెడ్డి..



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లిలో గురువారం ఘనంగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తులతో కలిసి రథాన్ని కదిలించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. అనంతరం రథయాత్రలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# రమణమూర్తి పై దాడిని ఖండించాలి

## దాడికి పాల్పడ్డ మతోన్మాది కశ్యప్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలి






**వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్** సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని మహనీయులు విగ్రహాల ముందు ప్లే కార్డ్స్ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య దుర్గాప్రసాద్ లు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ ,బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా కార్యదర్శి వేణుగోపాల్,స్వేరో జిల్లా నాయకులు బి బి పేట్ రాజు లు మాట్లాడుతూ జై భారత్, హిందూస్ ఫర్ ప్లూరాలిటీ ఒ ఈక్వాలిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయవిహారం రమణమూర్తి గారిపై దాడి చేసిన మతోన్మాది కశ్యప్ రెడ్డి ని తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ దాడిని ప్రజలు ప్రజాస్వామికివాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు. మంగళవారం నాడు బి ఆర్ కే టివి డిబేట్ లైవ్ లో రమణ మూర్తి తమ సమయం వచ్చినప్పుడు లైవ్ డిబేట్లోని అంశంపై కొన్ని ఫోటోలు చూపిస్తూ మాట్లాడటం జరిగిందని సమాధానం చెప్పే ధైర్యం లేక, అవగాహన లేక మతోన్మాది కశ్యపరెడ్డి రమణమూర్తి పై చెప్పుతో దాడి చేశాడని అన్నారు .శ్రీకృష్ణ భగవానుడి తల స్థానంలో మోడీ తల పెట్టడం అమానుషం, హిందువుల మనోభావాలు దెబ్బతీయొద్దు అని అలా పెట్టిన ఫొటో చూపిస్తూ రమణమూర్తి గారు మాట్లాడటమే నేరమయ్యిందా? అని ప్రశ్నించారు. ఈ ఆరెస్సెస్, బిజెపి వాళ్లకు దేవుడి కంటే మోడీ ఎక్కువయ్యాడా? దేవుడిని ఎందుకు అవమానించారు? ఇది తప్పని మాట్లాడినందుకు దాడి చేశారని చెప్పారు. సమాజంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, హిందూ, ముస్లిం మత సామరస్యానికి అహర్నిశలు పని చేస్తున్న రమణమూర్తిని సైద్ధాంతికంగా ఎదుర్కోలేకనే కుట్రపూరితంగా, ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి చేశాడనీ విమర్శించారు. మతోన్మాదులను ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు ఈ దాడులను ప్రజలు ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని అన్నారు కాశ్యప్ రెడ్డి ని వెంటనే అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జన జాగృతి సేన జిల్లా అధ్యక్షులు బంగారు కృష్ణ బి సి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దేవదాస్ సామాజిక ఉద్యమ నాయకులు బసవరాజ్ అనిల్ బౌద్ధ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు శివకుమార్ జై భారత్ జిల్లా నాయకులు దప్పు ప్రభాకర్ మచ్కురి ప్రసాద్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చెర్లగోపులారంలో రూ.8 లక్షల సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన చింత ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాకొండాపూర్ మండలం చెర్లగోపులారం గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారుఅనంతరం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించామని పేర్కొన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలు ప్రస్తుత పరిస్థితులను గమనిస్తున్నారని, మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు.

# వాజ్పాయ్ నగర్‌కు ఊరట.. కలుషిత నీటి సమస్య పరిష్కారానికి వాటర్ వర్క్స్ అధికారుల ప్రత్యేక చర్యలు

-ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన జనరల్ మేనేజర్ మాధవి
-క్షేత్రస్థాయిలో పరిశీలించిన డీజీఎం ప్రసాద్ బాబు
-ప్రత్యేక కెమెరా సర్వేతో పైప్‌లైన్ లోపాల గుర్తింపు
-సమస్య పరిష్కారం అయ్యే అంతవరకు రోజూ కు రెండు తాగునీటి ట్యాంకర్లు పంపిస్తామని హామీ
-అధికారుల చొరవపై బస్తీవాసుల హర్షం





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వాజ్పాయ్ నగర్ బస్తీలో తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తోందన్న ఫిర్యాదుపై వాటర్ వర్క్స్ అధికారులు వెంటనే స్పందించి చర్యలు ప్రారంభించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సాంకేతిక పరిశీలన చేపట్టడంతో పాటు, అప్పటి వరకు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు. బస్తీలో కొంతకాలంగా కలుషిత నీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కలుషిత నీటిని వినియోగించడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా రోజువారీ కూలీ పనులు చేసుకునే కుటుంబాలు వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ విషయాన్ని వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ మాధవి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రసాద్ బాబును సంఘటన స్థలానికి పంపించారు. ఈ నేపథ్యంలో వెంటనే వాజ్పాయ్ నగర్‌కు చేరుకున్న డీజీఎం ప్రసాద్ బాబు స్థానికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత కాంట్రాక్టర్ శంకర్కు ప్రత్యేక కెమెరా సర్వే నిర్వహించి పైప్‌లైన్‌లో డ్రైనేజీ నీరు కలుస్తున్న ప్రాంతాన్ని గుర్తించి, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ప్రజలు కలుషిత నీటిని వినియోగించవద్దని సూచించారు. ప్రత్యామ్నాయంగా ప్రతిరోజూ రెండు తాగునీటి ట్యాంకర్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం వరకు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఫిర్యాదుపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించడం, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు ప్రారంభించడం, తాత్కాలికంగా తాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడంపై వాజ్పాయ్ నగర్ బస్తీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన జనరల్ మేనేజర్ మాధవి, డీజీఎం ప్రసాద్ బాబు, వాటర్ వర్క్స్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టి కృషి

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి అదనపు కలెక్టర్ నగేష్**





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి:-** జిల్లాలో బాలల పరిరక్షణతో పాటు బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా బాలల పరిరక్షణ కమిటీ (డీసీపీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు విడిచిన పిల్లలను గుర్తించి తిరిగి విద్యాభ్యాసంలో చేర్చడంతో పాటు అనాథ, అర్ధానాథ చిన్నారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పాన్సర్‌షిప్, ఫోస్టర్ కేర్ సేవలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు పోక్సో కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.విద్యాశాఖ ప్రతి నెల డ్రాప్‌అవుట్ విద్యార్థుల జాబితాను సమర్పించాలని, ప్రతి పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులను నియమించాలని సూచించారు. పోక్సో బాధితులు, బాల్య వివాహాలకు గురైన పిల్లలు తప్పనిసరిగా తిరిగి పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్యశాఖ సైకాలజిస్టులు, సైకియాట్రిస్టుల ద్వారా అవసరమైన కౌన్సెలింగ్ సేవలు అందించాలని సూచించారు.పోలీసు శాఖ బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పంచాయతీరాజ్, డీఆర్‌డీఏ శాఖలు గ్రామ, మండల బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేసి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు ఆస్పత్రుల్లో అక్రమ దత్తతలు జరగకుండా పర్యవేక్షించాలని వైద్యశాఖకు సూచించారు. చైల్డ్ కేర్ సంస్థల్లోని పిల్లలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు నిపుణుల సేవలు అందించాలని పేర్కొన్నారు.జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని, బాల్య వివాహాలకు సహకరించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసమావేశంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జ్ఞానేశ్వర్, డీఎస్పీ ప్రసన్నకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో జగన్నాథ రథ యాత్ర ను ప్రారంభించిన జగ్గారెడ్డి





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి పట్టణం లో ఇస్కాన్ ఆధ్వర్యం లో వైభవంగా జగన్నాథ రథయాత్ర సంగారెడ్డి కొత్త బస్టాండ్ నుండి పిఎస్సార్ గార్డెన్ వరకు సాగిన యాత్రభజనలు, కోలాటాలతో భక్తిపారవశ్యంలో మునిగిన సంగారెడ్డి పురవీధులు అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి రథయాత్రను ఘనంగా ప్రారంభించారు.ఈ రథయాత్ర సంగారెడ్డి కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమై, పట్టణ పురవీధుల గుండా పిఎస్సార్ పిఎస్ఆర్ గార్డెన్ వరకు సాగింది. రథం కదిలిన వెంబడి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'జగన్నాథ్ కీ జై' అంటూ హరినామ స్మరణ చేశారు. యాత్ర పొడవునా భక్తులు చేసిన భజనలు ఆధ్యాత్మిక నాట్యాలు సంకీర్తనలతో పట్టణ వీధులన్నీ భక్తిపారవశ్యంతోమారుమోగాయి. ముఖ్యంగా మహిళా భక్తులు సాంప్రదాయ దుస్తులలో ప్రదర్శించిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వీక్షకులను అలరించాయి. భక్తులకు ఎక్కడికక్కడ ఇస్కాన్ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారుగత కొన్ని సంవత్సరాలుగా సంగారెడ్డి పట్టణంలో జగన్నాథ రథయాత్రను నిరంతరాయంగా నిర్వహిస్తూ ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న ఇస్కాన్ స్థానిక శాఖ ప్రతినిధులను జగ్గారెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన స్వయంగాభక్తి పాటలు పాడుతూ భక్తులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, ప్రముఖ నాయకులు కూన సంతోష్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఇస్కాన్ ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులుఈకార్యక్రమంలోపాల్గొన్నారు.




# వేలాది మంది భక్తుల మధ్య వైభవంగా సాగిన రథోత్సవం

-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా కార్యదర్శి భరత్ సింహ రెడ్డి
-భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగిన నాయకులు, ప్రజాప్రతినిధులు




**జీడిమెట్ల, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ (పద్మా నగర్ డివిజన్) పరిధిలోని వివేకానంద నగర్, సాయి నగర్, ప్రసూన నగర్, మాణిక్య నగర్, సుదర్శన్ రెడ్డి నగర్, కాకతీయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగి రథయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర భక్తి, ఐక్యత, సమానత్వానికి ప్రతీకగా నిలిచే మహోన్నత ఆధ్యాత్మిక ఉత్సవమని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర సహకారం పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. రథయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, ప్రతి కుటుంబంపై శ్రీ జగన్నాథ స్వామివారి దివ్య కటాక్షం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖశాంతులు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని రథయాత్రను విజయవంతం చేశారు. భక్తుల గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ రథయాత్ర ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగింది.

# అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**--రైతు సహకార సంఘాలను రాజకీయ నిరుద్యోగుల పునరావాస కేంద్రాలుగా మార్చే కుట్ర చేస్తోంది..**
**---కౌకుంట్ల చంద్రారెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి**

**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ పీఏసీఎస్ లలో పదవులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేస్తున్న అంశంపై నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,బీజేపీ పంచాయతీ రాజ్ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ సురేష్, నాగారం డివిజన్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కీసర డివిజన్ అధ్యక్షుడు బాలరాజు యాదవ్ లు ఉమ్మడి పత్రికా ప్రకటన విడుదల చేశారు..

**ఇందులో భాగంగా**

- పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.
- రైతుల సంక్షేమం కోసం ఏర్పాటైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలనే ప్రభుత్వ ప్రయత్నాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.
- దేశవ్యాప్తంగా రైతులకు తక్కువ వడ్డీపై పంట రుణాలు అందించడం, పంటల కొనుగోలు, సబ్సిడీ విత్తనాల పంపిణీ, ఎరువుల సరఫరా, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.
- రైతులే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకునే ఈ సంఘాలు రైతు ప్రయోజనాల పరిరక్షణకు ప్రతీకలని, అలాంటి సంస్థలను కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయ నిరుద్యోగులకు ఆశ్రయ కేంద్రాలుగా మార్చాలని ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.
- రైతులకు ఇచ్చిన హామీల అమలులో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సంపూర్ణ రుణమాఫీ హామీ నేటికీ అమలు కాలేదని, రైతు భరోసా పథకాన్ని పలుమార్లు వాయిదా వేసిందని, పంటలకు బోనస్ విషయంలో కూడా రైతులను మోసం చేసిందని ఆరోపించారు.
- రైతు సంక్షేమంపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులకు పదవులు కట్టబెట్టడంలో మాత్రం అసాధారణ వేగం ప్రదర్శించడం ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయని అన్నారు.
- రైతు సహకార సంఘాల నియామకాల అంశంపై హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం పెండింగ్‌లో ఉన్నప్పటికీ,న్యాయ ప్రక్రియను సైతం పక్కనబెట్టి తొందరపాటుగా ముందుకు సాగడం ప్రభుత్వ



అసలు ఉద్దేశాన్ని బయటపెడుతోంది

- ప్రజల ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలు, సొంత వర్గాల రాజకీయ పునరావాసమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు.
- రైతుల ఆత్మగౌరవాన్ని, సహకార సంఘాల స్వతంత్రతను దెబ్బతీసే ఏ నిర్ణయాన్నీ భారతీయ జనతా పార్టీ సహించదని, రైతుల పక్షాన అన్ని స్థాయిల్లో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# మాద్రి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ప్రతి ఓటరికి అండగాప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ఎన్టీఆర్ ఫౌండేషన్






**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంజేపీ కాలనీ GHMC డివిజన్ పరిధిలోని బండలగూడ ఈరోజు ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక SIR హెల్ప్ డెస్క్ నిర్వహించి ప్రజలకు సేవలు అందించాము. SIR నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం, ఫారాలు నింపడంలో సహాయం చేయడం, అవసరమైన పత్రాలపై మార్గనిర్దేశం చేయడం వంటి సేవలను మా వాలంటీర్లు అందించారుమీ ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత ఇంకా నమోదు పూర్తి చేయని వారు వెంటనే సార్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న

# ఎల్లారెడ్డి గూడా మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో కాప్రా డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం లో వంపుగుడ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాప్రా మరియు వంపుగూడ డివిజన్ల కోఆర్డినేటర్ లి సీతారాం రెడ్డిలి ముఖ్యఅతిథిగా, కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఆధ్వర్యంలో జరగగా, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు శ్రీహరి అధ్యక్షత వహించారు. ముందుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు- కోఆర్డినేటర్ శ్రీ సీతారాం రెడ్డిలిమాట్లాడుతూ- నూతనంగా ఎన్నికైన కాప్రా మరియు వంపుగూడ డివిజన్లో కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు శ్రీహరి మరియు అనూప్ రాజ్(టిల్లు యాదవ్ )లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం లి మందముల పరమేశ్వర్ రెడ్డిలి ఆదేశాల మేరకు కాప్రా డివిజన్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీలను వేయాల్సిందిగా మాజీ కార్పొరేటర్ లిస్వర్ణరాజ్ శివమణిలికి సూచించారు. పార్టీకి కష్టపడి కార్యకర్తలకు పదవులు లభిస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా లి స్వర్ణరాజ్ శివమణిలి మాట్లాడుతూ- కాప్రా డివిజన్ ఇప్పుడు కాప్రా మరియు వంపుగూడ డివిజన్లుగా విభజించబడిందని, కాప్రా డివిజన్ అధ్యక్షులు లి తన్నీరు శ్రీహరిలికి మద్దతుగా కాప్రా డివిజన్ జనరల్ బాడీ నిర్మాణం చేపడతామని తెలియజేశారు. కాప్రా డివిజన్లో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ బలోపేతం చేయడానికి ఈ జనరల్ బాడీ నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సూచన మేరకు కాప్రా డివిజన్లో జనరల్ బాడీ,మహిళా, యూత్, ఎస్సీ సెల్, బీసీ సెల్ మరియు మైనారిటీ సెల్ కమిటీ ఏర్పాటు చేయబడతాయని,పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తకు, నాయకునికి పదవులు లభిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు శ్రీహరిలి మాట్లాడుతూ - తనపై నమ్మకంతో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక చేసిన రాష్ట్ర టీపీసీసీ అధిష్టానానికి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిలికి, కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ లిస్వర్ణరాజ్ శివమణి కి, మాజీ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషులికు ధన్యవాదాలు తెలిపారు. కాప్రా డివిజన్లో కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని, కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని ముందుకు నడిపిస్తానన్నారు.

**ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ మురళీ**

మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విటల్ నాయక్, ఏ ఎం సి డైరెక్టర్ పూర్ణ యాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, వంపుగూడ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ టిల్లు యాదవ్ ,కాప్రా డివిజన్ మాజీ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు, కాప్రా డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అభ్యర్థి జి లక్ష్మీ,

సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుణశేఖర్,రాకేష్ యాదవ్,నరేందర్ గౌడ్, జి సత్యనారాయణ, సతీష్ యాదవ్,తోటకూర శ్రీకాంత్, జగదీశ్ గౌడ్, సత్తి రెడ్డి, రిజ్వాన్ ఖాన్, నాగరాజ్ యాదవ్, సతీష్ యాదవ్,జి హరి,అందె రాజు, జీవన్,రాజశీలన్, కె రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ కుమార్, ఆకుల సంతోష్, యస్వంత్, పవన్ కళ్యాణ్ , విజయ్, దయాకర్, అభివర్మ, శివ, మానస్ తదితరులు పాల్గొన్నారు.

# జిఓలు చూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమా?



**నారాయణ్ ఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** స్వర్గీయ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి,అప్పటి ఎమ్మెల్యే మరియు ఎంపి సురేష్ శెట్కార్ హయాంలో వచ్చినా జిఓలకు నిధులు మంజూరు అయ్యాయని,భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక అప్పటి జిఓలకు మంజూరైన నిధులతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని, నిరూపిస్తే భూపాల్ రెడ్డి రాజకీయ సన్యాసం తీసుకుంటారా? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు.గురువారం ఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ..మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని అసభ్య పదజాలంతో దూషించడం సబబు కాదు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాడు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న తన్నీరు హరీష్ రావు తన స్వార్థం కోసం సింగూరు జలాలు 16 టిఎంసిలు అక్రమంగా సిద్దిపేట,సిరిసిల్లకు తరలించారు అన్నారు.బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులపై ఎంతో ప్రేమను ఒలకబోస్తున్న హరీష్ రావ్ ఏడాదిన్నరా కాలంలో పూర్తి చేస్తామని చెప్పి ఎందుకు పూర్తి చేయలేరు అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే సంజీవరెడ్డి నియోజకవర్గంలో విద్యా,వైద్యం పట్ల ప్రత్యేక ద్రుష్టి సారించారని అందులో భాగంగానే వాసర్ వద్ద 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల,జర్మనీ,జపాన్ లాంటి దేశాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నారాయణఖేడ్ లో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు అన్నారు.ఎందుకు పనికిరాకుండా ఉన్న గ్రంథాలయాన్ని పునరుద్ధరించి,విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి వారు ఉద్యోగాలు సాధించడానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించారు అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్ లు మేమే ఏర్పాటు చేశామని చెబుతున్న భూపాల్ రెడ్డి వాస్తవాలు తెలుసుకోవాలని,బిఆర్ఎస్ హయాంలో 4,5 సబ్ స్టేషన్ లు మాత్రమే ఏర్పాటు చేశారని మిగతావి మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినవే అన్నారు. తిమ్మాపూర్,ఇరక్ పల్లి,సిర్గాపూర్ గ్రామాల వద్ద 132/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లను కూడ ఏర్పాటు చేయనున్నాము అన్నారు.కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్లను మిషన్ భగీరథ పేరుతో మంచి రోడ్లను విధ్వంసం చేసింది బిఆర్ఎస్ నాయకులు కాదా అన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతుందని,10 ఏళ్లలో నియోజకవర్గంలో పేదలకు బిఆర్ఎస్ ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదని పైగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తుంటే చూసి తట్టుకోలేక పోతున్నారు అన్నారు.ఖేడ్ నియోజకవర్గం ఎంపి సురేష్ శెట్కార్,ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాలనలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని,కాదని అంటే బహిరంగ చర్చకు సిద్ధమా అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్ పాటిల్,తాహేర్ ఆలీ,షారుఖ్ ఖాన్,ముంతాజ్,పండరిరెడ్డి,గోపాల్ రెడ్డి, మహేష్ చౌహాన్, రమేష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న హలో కార్మిక చలో తాడూరు కార్యక్రమం:

# ఏఐటీయూసీ మూడో మహాసభలను విజయవంతం చేయండి




**వాస్తవ తెలంగాణ నాగర్ కర్నూల్ (జూలై 16):** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఏ ఐ టి యు సి నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు. హెచ్ – 64 ఆర్టిజన్స్ కార్మికులను పర్మినెంట్ చేయాలి, కేంద్ర ప్రభుత్వ నూతన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక లోకం పోరాటాలకు సిద్ధమవ్వాలని,ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహా సభలను జయప్రదం చేయాలని,ఏఐటియుసి అనుబంధ యూనియన్ హెచ్ –64 టీజీ, జెన్కో ఆధ్వర్యంలో ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభ కరపత్రాల రిలీవ్ చేయడం జరిగింది, ముఖ్య అతిథులుగా ఎఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పాల్గొన్నారు. 1886వ సంవత్సరంలో అమెరికా చికాగో నగరం లో 8, గంటల పని 8, గంటల విశ్రాంతి,8, గంటల వినోదం కోసం సాగిన పోరాటాలు ఉద్యమాలు ద్వారా చరిత్రత్మక కార్మిక చట్టాలను సాధించింది, స్వాతంత్ర పోరాట కాలంలో అనేకమంది కార్మిక నాయకులు కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న దేశ స్వాతంత్ర కోసం తమ జీవితాలను త్యాగం చేశారు, లాలా లజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్, జవహర్ లాల్ నెహ్రూ, వి,వి, గిరి ఎస్ ఏ డాంగే వంటి మహానీయులు ఏఐటీయూసీ కార్మిక ఉద్యమాన్ని నడిపించారని చెప్పుకోవడానికి మనం ఎంతో గర్వపడుతున్నాం, కార్మికులు దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న 44 శ్రమ కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ శక్తులకు ఓడీఎం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్ లను ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది, 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే యాజమాన్యాల ప్రజా వ్యతిరేక విధానాలను నూతన లేబర్ కోడ్ లను ప్రోత్సహిస్తున్నాయని, దీనిని కార్మిక లోకం ఏకతాయత పైకి వచ్చి నిలిచి అడుక్కోవాలి, ఆర్టిజెన్సీ కార్మికులను పర్మెంటు చేయాలి, ఆర్డిడెన్స్ కార్మికులకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ ను అమలు చేయాలి, ఎంప్లాయిస్ కు పిఆర్సి ఇవ్వాలి,జెన్కోను ప్రైవేటుపరాన్ని చేసే ఆలోచనను విరమించుకోవాలి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై మరియు జిల్లా వ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకోవడానికి తాడూరు మండల కేంద్రంలో

జరుగుతున్న మహా ప్రదర్శనకు కార్మికులంతా భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హెచ్ – 64 కార్మిక యూనియన్ శ్రీశైలం ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు రామయ్య, బి లక్ష్మయ్య, కోశాధికారి రామసుబ్బయ్య, నాయకులు కుమార్, శ్రీను, మబుల్ మల్లికార్జున్, మోష, అబ్దుల్ ఖాదర్, మహిళా కార్మికులు గౌరీ, చంద్రకళ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# మర్రిపల్లి తండాలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**వాస్తవ తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 16):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండల పరిధిలోని మర్రిపల్లి తండా గ్రామంలో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఓటరు జాబితా డిజిటలైజేషన్ పనుల పురోగతిని నేరుగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)తో కలెక్టర్ మాట్లాడి గ్రామంలో మొత్తం ఓటర్ల సంఖ్య, కొత్తగా నమోదవుతున్న ఓటర్లు, పేరు మార్పులు, చిరునామా మార్పులు, తొలగింపులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వాటి పరిశీలన తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో నాణ్యతకు ఏమాత్రం భంగం కలగకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తూ ఈ నెల 24వ తేదీలోగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమని, అందువల్ల ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యం లేదా పొరపాట్లకు తావు లేకుండా విధులను నిర్వహించాలని బీఎల్ఓలు, సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ అక్కడి వారి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని గ్రామస్థులు ఆ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ, భవన నిర్మాణానికి స్థలం దానం చేసిన దాతలు తమకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. భవన నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థల దాతల ఫిర్యాదుపై సంబంధిత నిబంధనల ప్రకారం సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, బూత్ లెవల్ అధికారి, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఉన్నారు.

# భార్య సర్పంచ్ అయితే పెత్తనం భర్త ది



**వాస్తవ తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా, (జూలై 16):** ఆ గ్రామానికి భార్య సర్పంచ్ అయితే పెత్తనం మాత్రం భర్త దే అధికారిక కార్యక్రమాలలో సైతం అతను ముందుండి చలమని అవుతుంటారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం మన్నే వారి పల్లి గ్రామ సర్పంచ్ సునీత భర్త గురు నాయక్ ఇటీవల గ్రామంలో జరిగిన సర్ కార్యక్రమంలో అచ్చంపేట తహసిల్దార్ తో కలిసి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుర్చీలో కూర్చుని ప్రభుత్వ కార్యక్రమాలు చక్కదిద్దుతున్నాడు. భార్యల స్థానంలో భర్తల పెత్తనం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అచ్చంపేట నుండి కల్వకుర్తి కి వెళ్లేందుకు బస్సుల సంఖ్యను పెంచాలి




**వాస్తవ తెలంగాణ నాగర్ కర్నూలు జిల్లా (జూలై 16):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ఆర్టీసీ డిపో నుంచి ఉప్పునుంతల మొల్గర, ఉల్పర, గ్రామాల మీదుగా కల్వకుర్తికి వెళ్లే బస్సు సర్వీస్లు పెంచాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో రెండు బస్సులు నడిచే ఈ మార్గంలో ప్రస్తుతం ఓకే బస్సు నడుస్తుందని అందువల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓకే బస్సు నడుస్తూ ఉండడంతో సమయానికి బస్సులు లేక 12 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే బస్సు సర్వీసులు పెంచాలని కోరుతున్నారు.

# మోషంపూర్ , ఉప్పల్ వాయి, గ్రామ శివారులోని గోదాముల వద్ద మూడు గ్రామస్థుల ప్రజలు ధర్నా



**వాస్తవ తెలంగాణ కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 16:** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మోషంపూర్, ఉప్పల్ వాయి, పోసానిపేట గ్రామాల్లోని ప్రతి ఇండల్లోకి ఇళ్లలోకి గోదాముల్లో నిల్వ ఉంచిన ధాన్యానికి పట్టిన లక్క పురుగులు మూడు గ్రామాల ఇండ్లల్లోకి వచ్చి తినే తిండిలో, త్రాగే నీటిలో లక్క పురుగులు పడుతున్నాయని , వాటి వలన చిన్నపిల్లలు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందని, పిల్లల చెవులల్లకు లక్క పురుగులు వెళ్తున్నాయని అనారోగ్యం పాలవుతున్నారని, లక్క పురుగులు సమస్యను గోదాం యజమాన్యం అధికారులు పట్టించుకోని వెంటనే లక్క పురుగుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. లేకపోతే గోదాముల ముందు మూడు గ్రామాల ప్రజలు ఇంటికొకరు చొప్పున వచ్చి గోదాం లోపల వంట వార్పు చేసే ప్రసక్తి వస్తుందని డిమాండ్ చేశారు, ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని అన్నారు. అధికారులకు జిల్లా కలెక్టర్ కి లక్క పురుగుల సమస్య తీర్చాలని వినతి పత్రం ఇచ్చిన కూడా ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నాణ్యతలో రాజీ పడొద్దు.. నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**ప్రతి వారం పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలి.**
**క్షేత్రస్థాయిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్.**

**వాస్తవ తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 16):** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ విద్యార్థులకు ఆధునిక, నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతిష్ఠాత్మక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ గురువారం ఉప్పునుంతల మండలంలోని రాయిచేడ్ గ్రామంలో క్షేత్రస్థాయిలో, నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ప్రస్తుత దశ, ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. నిర్మాణ స్థలానికి చేరుకున్న కలెక్టర్, పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పూర్తిగా పరిశీలించి అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆమోదించిన డిజైన్, మ్యాప్, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగానే పనులు కొనసాగాలని స్పష్టం చేశారు. అనుమతులు పొందిన నమూనాలో ఎలాంటి మార్పులు చేయకుండా, నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న బేస్‌మెంట్ పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన, పనుల వేగాన్ని మరింత పెంచాలని సూచించారు. నిర్మాణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన యంత్రాలు, నిర్మాణ సామగ్రి, కార్మికులను సమకూర్చి పనులను వేగవంతంకొనసాగించాలనిప్రతి వారం పనుల పురోగతి స్పష్టంగా కనిపించేలా లక్ష్యాలను నిర్దేశించుకుని అమలు చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, భవనం ఎంతో కాలం పాటు విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రతి దశలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యతలో ఏమాత్రం రాజీ పడవద్దని హెచ్చరించారు. నిర్మాణానికి వినియోగించే సిమెంట్, స్టీల్, కాంక్రీట్ తదితర సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షిస్తూ పనులు కొనసాగించాలని నిర్మాణ ప్రాంగణంలో భద్రతా చర్యలను కూడా కచ్చితంగా అమలు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించిన కలెక్టర్, ప్రతి దశ పూర్తయిన వెంటనే నాణ్యతా తనిఖీలు నిర్వహించాలనిఆదేశించారు. నిర్మాణంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంలో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కీలకంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, వసతి గృహాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, డైనింగ్ హాల్ తదితర సౌకర్యాలతో కూడిన సమగ్ర విద్యా వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలనే లక్ష్యంతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను చేపట్టిందన్నారు. నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తామని, అలసత్వం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో వేగం, నాణ్యత రెండూ సమానంగా ఉండాలని, ప్రజాధనం వృథా కాకుండా ప్రతి రూపాయి ఫలితమిచ్చేలా అధికారులు పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఈడబ్ల్యూఐడిసి ఈఈ , అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, ఇంజనీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో లక్షల ఆదాయంఅ సాధించొచ్చు

**తక్కువ నీటితో అధిక లాభం, రైతులు ముందుకు రావాలి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**వాస్తవ తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 16):** వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకమైన పంటగా నిలుస్తోందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. అచ్చంపేట మండలంలోని లింగోటం గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు రాజశేఖర్ గౌడ్ తన 4 ఎకరాల్లో సాగు చేసిన ఆయిల్ ఫామ్ తోటను జిల్లా ఉద్యాన శాఖ, ఇతర రైతులు , ఆయిల్ ఫామ్ కంపెనీ అధికారులతో కలిసి గురువారం కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పరిశీలించారు. ఈ సందర్భంగా తోటలో మొక్కల పెరుగుదల, దిగుబడి, నీటి వినియోగం, నిర్వహణ పద్ధతులు, కోత విధానాలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ రైతుతో మాట్లాడి పంట సాగుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., లింగోటం గ్రామ రైతు రాజశేఖర్ గౌడ్ సాధించిన విజయం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, ముఖ్యంగా వరికి బదులుగా తక్కువ నీటితో అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్ ఫామ్ వంటి పంటలను సాగు చేయడం ద్వారా రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులకు ఆయిల్ ఫామ్ సాగు, నిర్వహణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. విజయవంతమైన రైతుల అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవడం ద్వారా ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రగతిశీల రైతు రాజశేఖర్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. రైతు సాధించిన విజయాన్ని కొనియాడుతూ, ఇదే స్ఫూర్తితో మరింత మంది రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు. భారత వాతావరణ శాఖ అధికారం వెల్లడించిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ సంవత్సరం వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు ఉన్నాయని, ప్రాజెక్టుల్లో కూడా నీటి నిలువలు కేవలం త్రాగునీటి అవసరాల కోసమే ఉన్నాయని, రైతులు ఈ విషయాలను అర్థం చేసుకోని, వరికి ఇతర ప్రత్యామ్నాయ పంటలను పండించేలా ముందుకు రావాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అక్కడ వచ్చిన కొంతమంది రైతులు 30 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రాగా, కలెక్టర్ వారి అందరిని అభినందించి, అందుకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు రైతు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం నాలుగు ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ ఏడాది మొదటిసారిగా వాణిజ్య స్థాయిలో దిగుబడి రావడం ప్రారంభమైందని చెప్పారు. ఎకరానికి సుమారు నాలుగు టన్నుల చొప్పున మొత్తం 16 టన్నుల ఆయిల్ ఫామ్ గింజలు ఉత్పత్తి అయ్యాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ప్రతి టన్నుకు రూ. 23,783 చొప్పున మొత్తం రూ. 3,65,000కు పైగా ఆదాయం వచ్చినట్లు కలెక్టర్‌కు రైతు వివరించారు. పంటకు మంచి మార్కెట్ ఉండటంతో పాటు ప్రభుత్వ మద్దతు కూడా లభిస్తుండటం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతు ఈ సందర్భంగా తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో డ్రిప్ ఇరిగేషన్‌నువినియోగిస్తున్నట్లు రాజశేఖర్ గౌడ్ చెప్పారు. ఈ పంటకు నీటి అవసరం తక్కువగా ఉండటంతో పాటు, నీటి వినియోగం కూడా సమర్థవంతంగా ఉంటుందని వివరించారు. సరైన నిర్వహణ, ఎరువుల వినియోగం, సమయానుకూల సంరక్షణతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశం మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల్లో పండిన గెలలను ఎలా గుర్తించాలి, కోతకు సరైన సమయం ఏది, ఏ విధానంలో గెలలను కోయాలి, కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి వంటి అంశాలను కలెక్టర్‌తో పాటు అక్కడికి వచ్చిన రైతులకు వివరించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే దిగుబడి మరింత పెరుగుతుందని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాన్ని అందజేస్తోందని తెలిపారు. రైతు మొక్కలు నాటిన సంవత్సరం నుంచి వరుసగా నాలుగు సంవత్సరాల పాటు ప్రతి ఎకరానికి రూ. 4,200 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా రైతులకు ప్రారంభ దశలో ఆర్థిక భారం తగ్గుతుందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, అచ్చంపేట డివిజన్ ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి జగన్, వ్యవసాయ అధికారులు, గ్రామ సర్పంచ్ వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు. =



# నూతన పెన్షన్ విధానం రద్దు చెయ్యాలి

**పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతి టీఎస్ సిపిఎస్ఇయు.**





**వాస్తవ తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 16):** తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో స్తానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర టీఎస్ సి పి ఎస్ ఈ యు నేతలు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను కలిసి టీఎస్ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యను రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరగా సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉద్యోగ సంఘాల నేతలకు హామీ ఇచ్చారు.

# కంటతడి పెట్టిస్తున్న ఉల్లి ధర



**వాస్తవ తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 16):** ఉల్లి పంట రైతులకు కాసుల పంట కురిపిస్తుండగా నిగదారులకు మాత్రం కంటతడి పెట్టేస్తుంది కేంద్రం కనీసం మద్దతు ధర ల 2,125 పెంచడంతో డిమాండ్ పెరిగింది. మేలో క్వింటాలు ఉల్లి ధర 1500 రూపాయలు ఉండగా ప్రస్తుతం మార్కెట్లో 3 వేల నుండి 3,300 రూపాయల వరకు చేరింది. ఆటో రిటైల్ మార్కెట్లో నెల కిందట వరకు వందకు నాలుగు కిలోలు కాగా ప్రస్తుతం 35 రూపాయల నుంచి 40 రూపాయలు పలుకుతుంది దీంతో వినియోగదారులకు ఉల్లి ధర కంటతడి పెట్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.